# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

శుక్రవారం | 11 | అక్టోబర్ | 2024 పేజీలు: 5


## సోలార్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా

# అదనపు ఆదాయం

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



అల్లూరి జిల్లా అక్టోబర్ 10 మనం న్యూస్: సోలార్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వ్యవసాయ భూములకు నీరందించి రైతులు అడనపు ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచ్గించారు. గురువారం హుకుంపేట మండలం, పెదగరువు గ్రామం, డుంబ్రిగుడ మండలం, బలియగూడ గ్రామాలలో కలెక్టర్ పర్యటించారు. పెదగరువు గ్రామంలో వాసన్ సంస్థ ఏర్పాటు చేసిన సోలార్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రోజెక్టు , మోటరైజడ్ బేబీ పల్వర్లు, జీవామృతం తయారీ యూనిట్, %ూ%3 వనం, నాటుకోళ్ల ఉత్పత్తి కేంద్రం, పలు పంటల నమూనాలను సందర్శించారు. సోలార్ తో పనిచేసే పల్పింగ్ యంత్రాలు డిజైన్ చేయాలని కలెక్టర్ సూచించారు. గిరిజన ప్రాంత రైతులకు వివిద పనిముట్లు యంత్రాలు అందించి వారికి జీవనోపాధి కల్పించాలని సూచించారు. వాసన్ సంస్థ అందిస్తున్న జలమిత్ర శిక్షణ, యంత్రాల మరమ్మత్తుల శిక్షణ బాగుందని, శిక్షణ పొందిన యువత ద్వారా ఐటీడీఏ ఇచ్చిన 121 మినీ సోలార్ పల్పింగ్ యంత్రాలను మరమ్మత్తు చేయించాలని సూచించారు. రైతులకు యంత్రాలను రిపేమేంట్ చేసే విదానమలో వెలుగు ద్వారా ..మిగతా 2లో

# మావోయిస్టుల ప్రాబల్యం తగ్గిస్తున్న చింతూరు ఏఎస్పి

### ఇద్దరు మావోయిస్టు లొంగుబాటు




చింతూరు మనం న్యూస్ అక్టోబర్ 10: చత్తీస్గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాకు చెందిన ఇద్దరు మావోయిస్టులు ముచ్చిక ఐత (20) మరియు మడకం హింగే (20) మావోయిస్టు సిద్ధాంతాలపై విసుగు చెంది, అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. సిపిఐ (మావోయిస్టు) కిష్టారం ..మిగతా 4లో

## ఈనెల 15 మధ్యాహ్నం 3 గంటలకే

# సిరిమానోత్సవం



- నీటితీరువా బకాయిలు
- నెలాఖరులోగా వసూలు
- పకడ్బంధీగా సాగునీటి
- సంఘాల ఎన్నికలు
- ఆర్ఓల సమావేశంలో జిల్లా
- కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్



విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో విజయనగరం, అక్టోబరు 10 మనం న్యూస్ : శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాన్ని 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. అధికారులంతా తమకు అప్పగించిన బాధ్యతలను ఖచ్చితంగా, నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో అమ్మవారి సిరిమానోత్సవం, విజయనగరం ఉత్సవాలు, సాగు నీటి సంఘాల ఎన్నికలు, నీటి తీరువా వసూలు, రేషన్ డీలర్ల రేషనలైజేషన్, పౌర సరఫరాలు, స్వీప్ కార్యక్రమం, ధాన్యం సేకరణ, ఈ క్రాప్ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. సిరిమానోత్సవాన్ని నిర్ణీత సమయానికే ప్రారంభించేందుకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ చెప్పారు. భక్తులు ఇబ్బంది పడకుండా మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5 గంటలకు ముగించేవిధంగా ప్రణాళికను రూపొందించామని, దీనిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. విఐపిల దర్శనాలకు కూడా నిర్ణీత సమయాన్ని కేటాయించనున్నట్లు తెలిపారు. సిరిమాను రథోత్సవంలో, ఇతర రథాల వెనుక అనుమతి ఉన్నవారు మాత్రమే పాల్గొనేలా చూడాలని, బయటవారు ప్రవేశించకుండా ..మిగతా 2లో

# లింగ వివక్ష వద్దు.. బాలికలకు ప్రాధాన్యతనివ్వండి

కలెక్టర్ హరీంధర్ ప్రసాద్



2

# బాల్యం విద్యాభ్యాసంలో అధ్యాపకులు వినూత్న బోధన చేపట్టాలి

### జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ



విశాఖపట్నం, అక్టోబర్ 10 మనం న్యూస్: విశాఖ నగరంలో గల బాల్యం విద్యా కేంద్రాల్లో బాల్యం విద్యార్థినీ విద్యార్థులను ప్రాథమిక విద్యకు సంసిద్ధం చేసేలా వినూత్నమైన పద్ధతిలో సృజనాత్మకత కలిగేలా బాల్యం అధ్యాపకులు విద్యా బోధన చేపట్టాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన రేసపువానిపాలెం జీవీఎంసీ బాల్యం విద్యా కేంద్రంలో బాల్యం విద్యా బోధన అభ్యాస సామాగ్రి తయారి పై అక్టోబర్ 9, 10 తేదీల్లో రెండు రోజులు బాల్యం అధ్యాపకుల కొరకు ..మిగతా 2లో

### సోలార్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా
# అదనపు ఆదాయం

మొదటి పేజీ తరువాయి...

అందించాలన్నారు. ఇక్కడ పంటలన్నీ ప్రక్రుతి వ్యవసాయ విధానంలో చేస్తున్నందున, ఈ ఉత్పత్తులను విశాఖపట్నం లోని పెద్ద పెద్ద మాల్స్ తో టై అప్ చేసి మార్కెటింగ్ సామర్థ్యాన్ని పెంచాలని ఆదేశించారు. అక్కడ డిమాండ్ ఉన్న కూరగాయలు పండించేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. నీటి వనరులున్న ప్రాంతాలన్నీ సద్వినియోగం చేసుకుని ఎక్కువ భూమిలో పంటలు పండించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతరం దుంబ్రిగుడ మండలంలో పర్యటించిన కలెక్టర్ అక్కడ తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలను సందర్శించి హాజరు, ఇతర రికార్డులను పరిశీలించారు. బలియగూడ గ్రామాన్ని సందర్శించి స్టెప్ కల్టివేషన్, కాఫీ, కూరగాయల నమూనాలను పరిశీలించారు. రైతులతో సమావేశమై ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న కాఫీ, మిరియాల పంటలలో వారు ఎదుర్కుంటున్న సమస్యలు, సవాళ్ళపై ఆరా తీసారు. వాసన్ సంస్థ (watershed support services and activities network) గత ఎనిమిదేళ్లుగా స్థానిక స్వచ్ఛంద సంస్థలు, ఆర్ వై ఎస్ ఎస్ సంస్థలతో కలసి ఐటిడిఏ ప్రాంతంలో వర్షాధార వ్యవసాయం, పశు సంపద, జీవనోపాదులపై పని చేస్తోందని ఆ సంస్థ డిపిఓ నాయుడు కలెక్టర్ కు తెలిపారు. ఈ పర్యటనలో ఆర్ వై ఎస్ ఎస్ సంస్థ డిపిఎం బాష్కర్, వాసన్ సంస్థ డిపిఎం లు నాయుడు, నరసింహ రావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్బిఎస్ నంద్, ఎస్ఎంఐ డిఇఇ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం విద్యాభ్యాసంలో అధ్యాపకులు వినూత్న బోధన చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి...

నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ 2024 %-% 2025 ఆర్థిక సంవత్సరంనకు గాను బాల్యం విధ్యా కేంద్రాలలో నమోదు



అయిన 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు ఉన్న విధ్యార్థిని విధ్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం లో ఆటలు మరియు పాటలు తో కూడిన విధ్యా భోదన అందించేందుకు గాను భోధనా అభ్యాస సామగ్రి తయారు చేసేందుకు గాను ప్రణాళిక సదస్సు అక్టోబర్ 9 మరియు 10 తేదిలలో రేసపువాని పాలెం జి.వి.యం.సి బాల్యం విధ్యా కేంద్రములో 37 బాల్యం విధ్యా కేంద్రాల నుంచి బాల్యం అధ్యాపకులతో నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యం తక్కువ ఖర్చుతో విధ్యార్థులకు ఉత్తమమయిన మరియు ఆకర్షితమైన పూర్వ ప్రాధమిక విద్యను అందిచే బోధనా సామాగ్రి తయారు చేసి అందిచటం మరియు తయారు చేసిన సదరు టీచర్ లెర్నింగ్ మెటీరియల్ ఒక కేంద్రం నుంచి వేరే కేంద్రము నకు మార్పిడి పద్దతిలో తీసుకొని 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు ఉన్న విధ్యార్థినీ విధ్యార్థులకు ఆహ్లాదకరమైన వినుత్నమయిన పద్దతిలో భోదన అందించి ప్రాధమిక విధ్యకు సంసిద్ధం చెయ్యడం ఈ కార్యక్రమంలో వివరించడం జరిగిందన్నారు. బాల్యం విధ్య కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థులకు భోదనా పరంగా ఈ కార్యక్రమం చాలా సహాయ పడుతుందని ఆయన తెలిపారు. ఇదే కాకుండా చిన్న పిల్లలు మొబైల్ ఫోన్ మరియు టీవీ లకు ఆకర్షితులు కాకుండా వారిలో పూర్వ ప్రాధమిక విద్య పై సృజనాత్మకత పెరిగే విధముగా విద్యా బోధన చేపట్టాలని బాల్యం అధ్యాపకులకు తెలియపరుస్తూ, బాల్యం విద్యార్థినీ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా విద్యను బోధించాలని అదనపు కమిషనర్ వారికి ఆదేశించారు. అనంతరం బాల్య అధ్యాపకులు తయారుచేసిన టీచర్స్ లెర్నింగ్ మెటీరియల్ను తిలకించి పరిశీలిస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ బాల్యం విద్యా పథకం సహాయకులు ఆవుపాటి మోహన్ కుమార్, పలువురు బాల్యం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 15 మధ్యాహ్నం 3 గంటలకే
# సిరిమానోత్సవం

మొదటి పేజీ తరువాయి...

జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వాహన దారులు ఇబ్బంది పడకుండా, పార్కింగ్ స్థలాలను అందరికీ అనుకూలంగా ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నీటితీరువా బకాయి లు సుమారు రూ.14కోట్లు ఉందని, దీనిపై దృష్టిపెట్టి ఈ నెలాఖరులుగా పూర్తిగా వసూలు చేయాలని తాశిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. నవంబరు 1 నుంచి జమాబందీ నిర్వహించాలని సూచించారు. సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ఈనెల 16 నుంచీ ప్రారంభం అవుతుందని, ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నిబంధనల మేరకు పక్కాగా నిర్వహించ డానికి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడా వివాదాలకు తావివ్వరాదని స్పష్టం చేశారు. సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించే 13 మంది తాశిల్దార్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. రేషన్ డీలర్ల రేషనలైజేషన్, ఖాళీల భర్తీ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శాలకు అనుగుణంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు వివిధ అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ సుదీర్ఘంగా సమీక్షించారు. తాసిల్దార్లంతా తమ జాబ్ చార్ట్ను విధిగా పాటించాలని సూచించారు. సాగునీటి సంఘాల ఎన్నికలకు ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలన్నారు. స్వీప్ కార్యక్రమంపై సమీక్షించారు. జనవరి 1, 2025 నాటికి 18 ఏళ్లు నిండేవారంతా ఓటుహక్కు పొందేవిధంగా ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను నిర్వహించాలని, దీనికోసం యువతను చైతన్య పరచాలని సూచించారు. రేషన్ దుఖానాల రేషనలైజేషన్, ఖాళీల భర్తీకి మార్గదర్శకాలను వివరించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ కోసం చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. తగ్గింపు ధరలపై టమాటా, నిత్యావసరాల పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆన్లైన్ ద్వారా ఇసుక సరఫరా విధానాన్ని వివరించారు. జిల్లాలో ఇసుక కొరత రాకుండా అక్టోబరు 15న కొత్తగా రెండు రీచ్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. చీపురుపల్లిలో ఇసుక స్టాక్ పాయింట్ను ప్రారంభిస్తామని జెసి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఓ ఎస్డి అనిత, ఎస్డిసిలు ప్రమీల, మురళీకృష్ణ, జోసెఫ్, సుధారాణి, ఆర్డిఓలు డి.కీర్తి, బి.వెంకట సత్యవాణి, వివిఎస్ఎస్ రామ్మోహన్, జెడిఏ విటి రామారావు, డిఎస్ఓ మధుసూదనరావు, డిఎం మీనాకుమారి, ఇరిగేషన్ ఇఇ వెంకటరమణ, తాసిల్దార్లు, డిటిలు పాల్గొన్నారు.

# లింగ వివక్ష వద్దు.. బాలికలకు ప్రాధాన్యతనివ్వండి

**కలెక్టర్ హరీంధర్ ప్రసాద్**

విశాఖపట్నం సెప్టెంబర్ 10 మనం న్యూస్: అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.జగదీశ్వర రావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ హరీంధర్ ప్రసాద్ ముఖ్య అతిధిగా బిల్ జంక్షన్ సమావేశ మందిరం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ%శీ%లో డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ బాలురు బాలికల నిష్పత్తి సమానంగా ఉండాలని మన విశాఖ జిల్లాలో ప్రతీ 1000 మంది బాలురకు 942 బాలికలు కలరని, ఈ నిష్పత్తి సమానంగా ఉండేలా చూడాలని ఆరోగ్య సిబ్బందిని ఐసిడిఎస్, డీఈవో కార్యాలయం, మహిళా పోలీస్ వారి సహకారంతో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.

ముఖ్య అతిధి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీసీ అండ్ పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రములన్ని కూడా లింగ నిర్దారణ పరీక్షలు చేయరాదని, నిబందనలు అతిక్రమించినచో కటినమైన చర్యలు తీసుకొనబడునని మరియు బాలికలు అన్ని రంగాలలోను ముందున్నారని కొనియాడారు. బాలికల హక్కులు ఉల్లంఘనకు వ్యతిరేఖంగా ప్రపంచ వ్యాప్తంగా ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్ళను ప్రపంచానికి తెలియచేయడానికి అక్టోబర్ 11, 2012 నుండి ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించటానికి లింగ వివక్ష రూపుమాపటానికి మహిళా సాధికారత కోసం పోరాటం అనేది బాలికా దినోత్సవం లక్ష్యం. ఈ ఏడాది "గర్ల్స్ విజన్ ఫర్ ది ఫ్యూచర్" (భవిష్యత్ కోసం బాలికల విజన్) అనే థీమ్ తో అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకొంటున్నాం. ఆడపిల్లల పట్ల వివక్షతకు తావు లేకుండా ప్రతీ ఒక్కరూ కృషి చేసినప్పుడే అడా మగ వ్యత్యాసాలు తొలగిపోతాయని తెలియచేసారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా లో గల ప్రభుత్వ పాటశాల పిల్లలకు "సేవ్ గర్ల్ చైల్డ్" అంశం పై వ్యాస రచన, వ్యక్త్రత్వ పోటీలు, పెయింటింగ్ పోటీలు మొదలగు వాటిపై నిర్వహించి జిల్లా విద్యాధికారి శ్రీమతి ఎల్.చంద్రకళ వారి పర్యవేక్షణలో విజేతల జాబితా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి నివేదించారు. దీని ప్రకారం వ్యాస రచన పోటీలో ఎం.జ్యోషిక, యల్లపువానిపాలెం, జడ్పీ హైస్కూల్, ప్రధమ బహుమతి రూ. 5,000 ఎం.హాసిని, కేజీబీవీ స్కూల్ పద్మనాభం, ద్వితీయ బహుమతి రూ.3,000 ఎల్.వర్షిణి, ప్రభుత్వ స్కూల్, పెందుర్తి, తృతీయ బహుమతి రూ.2,000 పెయింటింగ్ పోటీలో వై.నీతూ అక్షయ, గాజువాక, జెడ్పి హైస్కూల్, ప్రధమ బహుమతి రూ. 5,000 సామ్ అబ్రహం, జడ్పీ హై స్కూల్ నడుపూరు, ద్వితీయ బహుమతి రూ.3,000 పి.చాందిని, జడ్పీ హై స్కూల్, కణితి, తృతీయ బహుమతి రూ.2,000 వ్యక్త్రత్వ పోటీలో ఆర్.ప్రవల్లిక, జడ్పీ హైస్కూల్, %జ౧% అగ్రహారం, ప్రధమ బహుమతి రూ. 5,000/- పి.అచ్యుతరావు, ఎం జె పి ఏ పీ బి సి డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్ నరవ, ద్వితీయ బహుమతి రూ.3,000 బి.ఆదిత్య, జడ్పీ బాయ్స్ హైస్కూల్, గోపాలపాలెం తృతీయ బహుమతి రూ.2,000 ఈ బహుమతులన్నీ చెక్ రూపంలో విజేతలకు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా అందజేసారు.





తదుపరి ఐ సి డి ఎస్ పి డి డా.గొంప జయదేవి మాట్లాడుతూ అనాధ బాల బాలికలు ఎవరైనా తమవద్దకు తీసుకువచ్చినట్లయితే వారి సంరక్షణ బాద్యతలు తీసుకుని శిశు గృహ కేంద్రములలో వారిని చేర్పిస్తామని తెలియచేస్తారు.

తదుపరి జిల్లా విద్యా శాఖాధికారి ఎల్.చంద్రకళ మాట్లాడుతూ బాలికలైనా, బాలురైనా సమానమని, బాలురతో సమానంగా బాలికలకు విద్య నేర్పించాలని, దానివలన వారు మంచి స్థితికి రాగలరని తెలియచేసారు.

తదుపరి వి జి హెచ్ గైనకాలజిస్ట్ డా.ఉషా ప్రసాద్ వారు మాట్లాడుతూ బాలికలు ఏదైనా సాదించాలని అంటే బాలురకన్నా అధికంగా కష్ట పడతారని సమానబావాలు కలుగచేసే విధంగా తల్లితండ్రులు నిర్దేశించాలని తెలియచేసారు.

తదుపరి డా.ఎస్.జీవనరాణి, జిల్లా వ్యాది నిరోధక టీకాల అధికారి వారు మాట్లాడుతూ ఆడపిల్లను రక్షించుకుందాం, అమ్మతనాన్ని కాపాడుకుందాం అనే బాలికలు చదువుకోవడం వలన మంచి ఉన్నత స్థితికి ఎదుగుతారని తెలియచేసారు.

తదుపరి చివరగా లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం అడయినా, మగయినా గర్భం సమయంలో స్కానింగ్ కేంద్రమునందు నిర్ధారణ చేయరాదని తెలియచేస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున తెలియచేస్తూ శ్రీ బి.నాగేశ్వర రావు, డెమో వారు ధన్యవాదాలు తెలియచేస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ సమావేశం నందు ప్రోగ్రాం అధికారులు, ఐసిడిఎస్ సిబ్బంది, విద్యా శాఖ సిబ్బంది, బి.నాగభూషణం, ఎం పి హెచ్ ఈ ఓ, జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వరద సాయాన్ని కూడా రాజకీయం చేస్తారా..!

## జగన్ తీరుపై మండిపడ్డ టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, అక్టోబర్ 10, మనం న్యూస్: విజయవాడ ను వరదలు ముంచెత్తడం తో ప్రజల కష్టాలను తీర్చేందుకు 10 రోజుల పాటు ప్రజలతో మమేకమై అధికార యంత్రాంగంతో కలసి రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేసి బాధితులకు చంద్రబాబు నాయుడు ఎంతో దైర్యం నింపితే హర్షించాల్సింది పోయి రాజకీయ విమర్శలు చేస్తారా అని వైకాపా అధినేత జగన్ రెడ్డిని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ప్రశ్నించారు. భాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయ సహకారాల విషయంలో కేంద్రం కూడా సంతృప్తి వ్యక్తం చేసిందని అన్నారు. కానీ ఇక్కడ ఉన్న మీకు మాత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన సేవలు కనబడవని అన్నారు. హడాహుడిగా వచ్చి కోటి రూపాయలు సాయం ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టని జగన్ రెడ్డి.. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వరద సాయంపై అసత్య ప్రచారం చేయడం తగదని అన్నారు. వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు 203.3 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తే, జగన్ రోత పత్రికలో రూ. 534 కోట్లు మింగేశారంటూ తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటని అన్నారు. అధికారంలో ఉండగా సిద్ధం ప్లెక్సీలకు, సర్వే రాళ్లపై బొమ్మలకు, రంగులకు, సొంత పత్రికలో ప్రకటనలకు, విలాసాలకు, ప్రచార పిచ్చికి సుమారుగా రూ. 5 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన దేశం మొత్తం మీద ఏకైక తుగ్లక్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డేనని అన్నారు. మాజీ ముఖ్యమంత్రివి అయికూడా కనీసం మానవత్వం లేకుండా రాజకీయ విమర్శలు చేయడం మానుకోవాలని గంటా నూకరాజు అన్నారు.



# ఉపాధి హామీ సామాజిక తనిఖీలపై స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహణ

పెదబయలు సెప్టెంబర్ 10మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం మండల కేంద్రంలో గల ఇందిరా క్రాంతి భవనం వద్ద సామాజిక తనిఖీల సిబ్బందితో సమావేశం నిర్వహించిన వైస్ ఎంపీపీ రాజబాబు గత 2023వ సంవత్సరములో జనవరి నుండి మార్చి 2024 మద్యకాలంలో ఉపాధి హామీ పనుల నిర్వహణలో భాగంగా 23 గ్రామ పంచాయతీల గ్రామాలకు ఉపాధి హామీ వేతనదారులు పనులు చేసిన వాటిని సామాజిక తనిఖీలు నిర్వహించి, వాటి యొక్క లావాదేవులపై సమగ్ర విచారణ జరుపుట కొరకు, స్థానిక ఉపాధి కార్యాలయంలో సమావేశం నిర్వహించామని తెలిపారు ఉపాధి హామీ ద్వారా నిర్వహించిన, పనులన్నిటిలోని పరిశీలించి పూర్తి నివేదికతో గ్రామసభ నిర్వహించి ప్రజలకు,సామాజిక తనిఖీలపై పూర్తి అవగాహన కల్పించి, ఉపాధి హామీలో ఉన్న లోట్పాట్లను పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించాలని కోరారు, ఈ జాబ్ కార్డు లబ్ధిదారులకు పూర్తిస్థాయి వేతనాలు వాళ్ల యొక్క మెజర్మెంట్ విధానాన్ని పరిశీలించాలని, ఆయన సూచించారు, పూర్తి పరిశీలన అనంతరం మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులకు తెలియపరచాలని కోరారు,

ఈ కార్యక్రమంలో ఈ ఇ పి ఆర్ డి నరసింగరావు సర్పంచులు ఎంపీటీసీలు సామాజిక బృందం ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియన్ ప్రతినిధుల బృందం గీతం సందర్శన

మధురవాడ అక్టోబర్ 10 మనం న్యూస్ : చెన్నైలోని ఆస్ట్రేలియన్ కాన్సులేట్ కార్యాలయం అధికారులుతో పాటు రాయల్ ఆస్ట్రేలియన్ నేవీకి చెందిన అధికారుల బృందం గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఆస్ట్రేలియా డిప్యూటీ కాన్సూల్ జనరల్ డేవిడ్ ఎగ్గిస్టన్, ఆస్ట్రేలియా నేవీ ఫ్లీట్ కమాండర్ రియర్ అడ్మిరల్ క్రిస్టోఫర్ స్మిత్లతో కూడిన ప్రతినిధి బృందంతో గీతం ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్ రావు, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధికారులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గీతం ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ రావు మాట్లాడుతూ గీతం నిర్వహిస్తున్న వివిధ కోర్సులు, పరిశోధన ప్రాజెక్టులు, అంతర్జాతీయ సంబంధాలను వివరించారు. అనంతరం ఆస్ట్రేలియన్ ప్రతినిధి బృందం గీతం విద్యార్థులతో సమావేశం అయింది. ఆస్ట్రేలియా డిప్యూటీ కాన్సూల్ జనరల్ డేవిడ్ ఎగ్ లెస్టన్ మాట్లాడుతూ భారత్ ఆస్ట్రేలియా దేశాల మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని ముఖ్యంగా క్లీన్ ఎనర్జీ, అగ్రోబిజినెస్లతో పాటు విద్యా, పర్యాటక రంగాలు, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం లలో పరస్పర సహకారానికి కృషి చేస్తున్నామన్నారు. విశాఖ పోర్టుకు దిగుమతి అయ్యే వాటిలో ఆస్ట్రేలియా బొగ్గు కీలకమైనదని తెలిపారు. ఆస్ట్రేలియాలో పెద్ద ఎత్తున భారతీయలు విద్యను అభ్యసిస్తున్నారని వీరి కోసం సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా–ఇండియా పనిచేస్తుందన్నారు. సముద్రయాన రంగంలో భద్రత, వాణిజ్య అభివృద్ధి ఇరు దేశాలకు ప్రధాన అంశం అని తెలిపారు.ఆస్ట్రేలియా నేవీ ఫ్లీట్ కమాండర్ రియర్ అడ్మిరల్ క్రిస్టోఫర్ స్మిత్ యువతలో నాయకత్వ లక్షణాలు అనే అంశంపై కీలక ప్రసంగం చేశారు. నేటి తరం యువతలో నైపుణ్యాలు, సృజనాత్మక శక్తి అధికంగా ఉంటోందని వాటిని దేశం కోసం, సంస్థల అభివృద్ధి కోసం ఉపయోగించాలని సూచించారు. యువత తమలోని బలాలతో పాటు బలహీనతలను విశ్లేషించుకుని తమ చుట్టూ ఉండే వారిని ప్రభావితం చేసే నాయుకులుగా ఎదగాలన్నారు. యువత ఏరంగాన్ని ఎంచుకున్నా అందులో పూర్తి పట్టు సాధించాలని, తమ లక్ష్యం ఏమిటో నిర్ణయించుకోవాలని కష్టపడి వాటిని చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జిసిజిసి) అధిపతి కె.వి. ఉమాదేవి, విశాఖ జిసిజిసి డైరక్టర్ వంశీకిరణ్ సోమయాజుల, డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ బి. రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.






# దుర్గ దేవి అలంకరణలో అమ్మ వారు

ఎటపాక: అక్టోబర్ 10 మనం న్యూస్ : నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు ఎనిమిదో రోజు అయినా గురువారం దుర్గ దేవి అలంకరణలో భక్తులు దర్శనమిచ్చారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం గుండాల కాలనీ గ్రామంలో కనక దుర్గ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవంలో భాగంగా అమ్మవారు గురువారం దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మ వారిని గ్రామస్తులు,చిన్నారులు,భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.ఎనిమిదో రోజు దుర్గతులను నాశనం చేసే శ్రీ దుర్గ దేవి అలంకరాం కుమారుడైన దుర్గమూడు అనే రాక్షసున్ని సంహారించింది అష్టమి రోజునే,కనుక ఈ రోజును దుర్గాష్టమి అని,దుర్గముని సంహారించిన అవతారం దుర్గ దేవి అవతారం కనుక దేవిని 'దుర్గా' అని పిలుస్తారు. శ్రీ దుర్గాదేవి ఉగ్ర స్వరూపిణి కనుక ఈ దేవిని దుర్గా అష్టోత్తారాలు, దుర్గా సహస్రనామాలకు బదులు శ్రీ లలితా అష్టోత్తరాలు, శ్రీ లలిత సహస్రనామాలుతో పూజిస్తారు. టందుకంటే లలితా పరమ శాంత రూపం దుర్గ రూపం అని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# రతన్ టాటా మృతికి నవీన్ జ్ఞానేశ్వర్ సంతాపం

భీమునిపట్నం, అక్టోబర్ 10, మనం న్యూస్: పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి పట్ల వేములవలస పంచాయతీ ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. నిజాయితీ కలిగిన వ్యాపారవేత్తగా భరతమాత ముద్దుబిడ్డగా పేరుగాంచిన రతన్ టాటా మృతి యావత్ భారతదేశానికి తీరని లోటు అన్నారు. ప్రపంచ దేశాల్లో సైతం తన వ్యాపారాలను ప్రారంభించి భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంచిన వ్యక్తిగా వ్యాఖ్యానించారు. పేదవారి కోసం ఉచితంగా విద్య వైద్యం దేశమంతా సమకూర్చిన మహానుభావుడు లోటు తీరనదని అతని ఆత్మకు శాంతి చేకూరాలని నవీన్ జ్ఞానేశ్వర్ తన ప్రకటనలో పేర్కొన్నారు.





# 8వ వార్డ్ సమస్యలపై జెడ్సీకి వినతి

మధురవాడ అక్టోబర్ 10 మనం న్యూస్ : జీవీఎంసీ 8వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించే దిశగా నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని జోన్.2 కమిషనర్ పి సింహాచలం కు టీడీపీ 8వ వార్డు అధ్యక్షులు చెట్టిపిల్లి గోపి తదితరులు వినతిపత్రం అందించారు.వార్డులోని పలు కాలనీల్లో పలుచోట్ల మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని, వీధి దీపాలు మరమ్మతులు, సిసి రోడ్లు, మురుగు నీటి కాలువలు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆయా పనులకు సంబంధించి త్వరిత గతిన పరిష్కరించాల్సిన వాటిని జెడ్సీకి వివరించారు. తెలుగు యువత అధ్యక్షులు ఒమ్మి బాబూరావు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు అండగా నిలబడతాం

**-నగర పోలీస్ కమిషనర్ సంకభ్రత బాగ్చి**




విశాఖపట్నం అక్టోబర్ 10 మనం న్యూస్ : అక్టోబర్ 10 ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవం పురస్కరించుకొని ఏ యు టి డి షెల్టర్స్ హోమ్ నిర్వాహకులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నగర పోలీస్ కమిషనర్ డాక్టర్

సంకభ్రత బాగ్చి హాజరయ్యారు. ఇక్కడ ఉన్న హోం కి పోలీసులు నుంచి ఎటువంటి సహకారం కావాలనా పూర్తి స్థాయిలో అందజేస్తామని సిపి తెలియజేశారు. పోలీసు వ్యవస్థ ప్రతి పౌరుని యందు బాధ్యతతో వ్యవహరిస్తుందని గుర్తు చేశారు

# మావోయిస్టుల ప్రాబల్యం తగ్గిస్తున్న చింతూరు ఏ ఎస్ పి



**మొదటి పేజీ తరువాయి...**

ఏరియా కమిటి, 8 ప్లటూన్ సభ్యుడు ముచ్చిక ఐత, అలాగే కొంటా ఏరియా కమిటి సభ్యురాలు మడకం హింగే, తమ ప్రాణ భయంతో పాటు మావోయిస్టు అగ్రనేతల తీరుతో విసిగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. లొంగుబాటు సందర్భంగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, అమిత్ బందార్ మరియు చింతూరు సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, పంకజ్ కుమార్ మీనా మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాల సద్వినియోగం చేసుకోవాలని, లొంగిపోయిన వారికి అన్ని రాయితీలు సకాలంలో అందించబడతాయని తెలిపారు.

# సంత తరలింపు ప్రతిపాదనను విరమించుకోవాలి

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా..**




మధురవాడ అక్టోబర్ 10మనం న్యూస్ :

గత నలపై సంవత్సరాలుగా మధురవాడ లో శనివారం వారపు సంత నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్న పేదలను తరలించాలనే ప్రయత్నం మానుకోవాలని సిఐటీయు,ఐఎఫ్టీయు,పీఓడబ్ల్యూ సంఘాలు డిమాండ్ చేశాయి.గురువారం జీ వి ఎం సి జోనల్ 2 కార్యాలయం వద్ద భారీ ఎత్తున ధర్నా

నిర్వహించారు.ముందుగా ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం కు పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం పెద్దయెత్తున నినాదాలు చేశారు.ఈ ధర్నా లో పాల్గొన్న ఐఎఫ్టీయు,నాయకులు ఎం వెంకటేశ్వర్లు,సిఐటీయు నాయకులు పి రాజ్ కుమార్,పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి ఎం లక్ష్మి మాట్లాడుతూ గత రెండు వారాలుగా సంత వర్తకులను వ్యాపారం చేసుకొనివ్వకుండా, బెదిరిస్తూ, సామాన్లను తొలగిస్తూ పోలీసువారు,జీవిఎంసి వారు ఇబ్బంది పెడుతున్నారని తెలియ జేశారు. కలెక్టరుని, స్థానిక ఎంఎల్ఏకి వినతిపత్రాలు ఇచ్చి విన్నవించినా దాడులు అపకపోవడంతో ఈ ధర్నాకి దిగవలసి వచ్చిందన్నారు. జోనల్ కమిషనర్ లేకపోవడంతో ఛాంబర్ ముందు బైఠాయించి నినాదాలు చేశారు. అనంతరం వచ్చిన జోనల్ కమిషనర్ సింహాచలం కి వినతి పత్రం అందజేశారు.అనంతరం జెడ్ సి,పీఎం పాలెం సిఐ జీ బాలకృష్ణ చర్చలు నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ల ప్రతినిధులు సంత వర్తకులను వేరే చోటకు తరలించకుండా,ఇదే ప్రాంతంలో ప్రత్యామ్నాయ మార్గాలను ప్రతిపాదించారు. దీనికి స్పందించిన అధిరులు ఉన్నత అధికారులతో చర్చించి, తెలియజేస్తామని,అప్పుడు చర్చలు జరుపుతామని హామి ఇచ్చారు.అంతవరకు సంత నిర్వహణకు ఆటంకం కలిగించమని ఇరువురు అధికారులు సంత వర్తకులకు హామి ఇచ్చారు.అనంతరం ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో సి ఐ టీ యు నాయకులు డి అప్పలరాజు, ఐ ఎఫ్ టీ యు నాయకులు గీత,వెంకటలక్ష్మి,సంఘం నాయకులు టీ అప్పారావు, శంకర్రావు,వి వెంకటరావు, ఎస్ కే ఫాతిమా, ఎస్ కే మస్తాన్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల పనులు వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**



అల్లూరి జిల్లా– పాడేరు, అక్టోబర్ 10 మనం న్యూస్: మెడికల్ కళాశాల పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఐతే నాణ్యతా లోపాలు లేకుండా నిర్మాణాలు సాగించాలని, నాణ్యతా లోపాలు సహించ బోనని హెచ్చరించారు. గురువారం మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన కలెక్టర్ నిర్మాణాల పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. మెడికల్ కళాశాల భవనంలో పూర్తి కానున్న తరగతి గదులు, అనాటమీ, బయో కెమిస్ట్రీ, హిస్టాలజి ల్యాబ్స్, ఆఫీస్ గదులు, మ్యూజియం, డైనింగ్, వసతి గృహాలు తదితర నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచిన కలెక్టర్ త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి క్లాసుల నిర్వహణకు అప్పగించాలని ఆదేశించారు. ఇటీవల నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఈ ఏడాది నుండే ఎంబిబిఎస్ తరగతులకు అనుమతించిన నేపథ్యంలో కలెక్టర్ మెడికల్ కళాశాల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వేగావంతానికి చర్యలు తీసుకుంటున్నారు.

ఈ పరిశీలనలో కళాశాల ప్రిన్సిపాల్ డా. హేమలత, ఎపిఎస్ఎంఐడిసి కార్యనిర్వాహక ఇంజనీర్ అచ్చెం నాయుడు, డిఇఇ వర్మ, ఎఇఇ సురేష్, డిజిఎం మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ ఫ్యాషన్లకు నిలయం స్ట్రాచ్ షోరూమ్

**హీరో ఉపేంద్ర**



విశాఖపట్నం అక్టోబర్ 10 మనం న్యూస్: విశాఖ తూర్పు నియోజక వర్గం మద్దిలపాలెం జాతీయ రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్ట్రాచ్ షో రూం వస్త్ర దుకాణాన్ని హీరో కంచర్ల ఉపేంద్ర గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, యువత అభిరుచులకు పెట్టింది పేరు స్ట్రాచ్ షో రూం అని కొనియాడారు. ఇక్కడి వస్త్రాలు చాలా బాగున్నాయి. అన్ని వెరిటీల దుస్తులు ఇక్కడ అందుబాటులో వున్నాయి అని పేర్కొన్నారు. విశాఖ లో మరిన్ని దుకాణాలు ఏర్పాటు చేయాలి అని ఆశాభావం వ్యక్తం చేశారు.

షోరూం యజమాని దీపక్ వసిస్ట్ మాట్లాడుతూ, విశాఖలో తమకు ఇది మూడవ బ్రాంచ్ అని తెలిపారు. పురుషులకు అన్ని రకాల దుస్తులు అందుబాటులో ఉన్నాయి అన్నారు. దసరా, దీపావళి పండగలు సందర్భంగా ఆఫర్లు ప్రకటించడం జరిగింది అన్నారు. వినియోగదారులు, పర్యాటకులు ఈ ఆఫర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పురుషులకు అవసరమైన దుస్తులు అందుబాటు ధరల్లో విక్రయిస్తున్నట్టు తెలిపారు. పలు రకాల బ్రాండెడ్ దుస్తులు తమ షో రూం లో అందుబాటులో ఉన్నాయి అన్నారు. మారుతున్న యువత అభిరుచికి అద్దం పట్టేలా పలు రకాల ఫ్యాషన్ దుస్తులు విక్రయిస్తున్నా ము అన్నారు. ఈ కార్య క్రమంలో ఏ పి మా అధ్యక్షుడు బయ్యా శ్రీనివాస్, షో రూం సిబ్బంది , వినియోగదారులు పాల్గొన్నారు.

# మిరియాలు వలిచే యంత్రాలకు దరఖాస్తులు గడువు పొడిగింపు

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



అల్లూరి జిల్లా పాడేరు అక్టోబర్ 10 మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం స్పైసెస్ బోర్డు సహకారంతో గిరిజన రైతులకు రాయితీపై మిరియాలు వలిచే యంత్రాలు, శభ్రపరిచే యంత్రాలు పంపిణీ చేయడానికి దరఖాస్తులు స్వీకరణ ఈనెల 20 వరకు గడువు పొడిగించామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మిరియాలువలవడానికి, ఎండబెట్టిన తరువాత శుభ్రం చేయడానికి ఉపయోగ పడే యంత్రాలను గిరిజన రైతులకు 75 శాతం రాయితీపై అందిస్తామన్నారు. యంత్రాలు, విద్యుత్తు, డీజిల్, పెట్రోల్ సహాయంతో పనిచేస్తాయన్నారు. అదే విధంగా అల్లం, పసుపు పాలిష్ చేసే యంత్రాలను 75 శాతం రాయితీపై మంజూరు చేస్తామన్నారు. రైతులు ముందుగా యంత్రాలకు పూర్తిగా చెల్లింపు చేయాలని పేర్కొన్నారు. అనంతరం రైతు ఖాతాకు 75శాతం రాయితీ జమ చేస్తామన్నారు. మిరియాలు, అల్లం, పసుపు సాగు చేస్తున్న గిరిజన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 90 శాతం రాయితీపై అందిస్తామన్నారు. ఐటిడిఏ కార్యాలయంలో స్పైసెస్ బోర్డు కార్యాలయం లో ఉన్న ఉద్యాన వన విభాగం లో విభాగం లేదా సెరీకల్చర్ లో అక్టోబరు 20 వ తేదీలోగా దరఖాస్తులను అందజేయాలని కోరారు. దరఖాస్తులకు ఆధార్ కార్డు, కులధృవీ కరణ పత్రం, బ్యాంకు పాసు పుస్తకం మొదటి పేజీ, పోడు పట్టా లేదా భూమి పట్టా జెరాక్స్ కాపీలను (కనీసం 1 ఎకరం భూమి) మొబైల్ ఫోన్ నంబరు, పాస్ పోర్టు సైజులను దరఖాస్తులకు జత చేయాలని పేర్కొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



భీమునిపట్నం, అక్టోబర్ 10, మనం న్యూస్: మండలంలోని పలుచోట్ల శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వెంకటాపురం, ఆనందపురం ఎస్సీ బీసీ కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాల వద్ద మండలంలోని వేములవలస పంచాయతీకి చెందిన ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ప్రత్యేక పూజలు జరిపారు. ఇందులో భాగంగా ఆయన రెండు చోట్ల పదివేల రూపాయలు చొప్పున 20 వేల రూపాయల విరాళాన్ని ఉత్సవ కమిటీలకు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అత్యంత భక్తిశ్రద్ధలతో చేస్తున్న ఈ ఉత్సవాలకు తగిన సార్ధకత చేకూరుతుందన్నారు. దుర్గాదేవి అనుగ్రహంతో అందరూ ఎల్లవేళలా విజయాలతో పాటు సుఖసంతోషాలతో ఉండాలని నవీన్ జ్ఞానేశ్వర్ ఆకాంక్షించారు. వెంకటాపురంలో స్థానిక యువత సుంకరి శివ, దొంతల కనకరాజు, ఇల్లాపు వెంకట్ జగన్, ముడసల శ్రీను కమిటీ సభ్యులు పాల్గొనగా ఆనందపురం ఎస్సీ బీసీ కాలనీలో ఫ్రెండ్స్ ఎవెర్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి.

## భీమిలి మండలంలో ఫ్రీ హోల్డ్ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, అక్టోబర్ 10 మనం న్యూస్:- జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం సాయంత్రం భీమిలి మండలంలో పర్యటించారు. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనించారు. ఫ్రీ హోల్డ్ భూములను పరిశీలించారు. మండల పరిధిలోని అన్నవరం గ్రామంలోని పరిస్థితిని సమీక్షించిన ఆయన అక్కడి రైతులతో మాట్లాడారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. రైతుల నుంచి పలు కోణాల్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ రామారావు, సర్వేయర్లు ఇతర అధికారులు ఉన్నారు.



## ఎంపిపీ, జెడ్పిటీసి చేతులమీదుగా సామాజిక భవనం ప్రారంభం

అనంతగిరి అక్టోబర్ 10 (మనంన్యూస్) మండలంలో లక్ష్మీపురం పంచాయితీ కేంద్రంలో 15వ ఆర్ధిక సంఘం నిధులు 3 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన సామాజిక భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక సర్పంచ్ సోమేల రూతు అధ్యకతన ఎంపీపీ శెట్టి నీలవేణి జెడ్పిటీసి దీసారి గంగరాజుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ,ఎంపీపీ మాట్లాడుతూ, పంచాయితీ సర్పంచ్ 15వ సంఘం నిధులు కేటాయించి సామాజిక భవనం నిర్మించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభినంచారు ఈ కార్యక్రమంలో టోకురు సర్పంచ్ కిల్లో మోస్య, ఎగువశోభ సర్పంచ్ కొర్ర సింహాద్రి సిపిఎం పార్టీ మండల సోమెల నాగులు వైస్ సర్పంచ్ పాంగి.అర్జున్ ప్రజలు పాల్గొన్నారు.

## పీఎం జన్ మన్ పథకం ద్వారా మంజూరైన ఇళ్లకు భూమి పూజ

ముంచంగిపుట్టు అక్టోబర్ 10(మనం న్యూస్) : ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా మంజూరైన ఇల్లు నిర్మాణానికి మండలంలో మారు మూల బరడ పంచాయతీ హంసబంధ గ్రామంలో గురువారం పంచాయతీ సర్పంచ్ సీసా పార్వతి, ఎంపిటిసి కోడా నబ్బో లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద బరడ పంచాయతీ పరిధిలో 153 గృహాలు మంజూరు అయ్యాయని, ఒక ఇల్లు నిర్మాణానికి రెండు లక్షల నలభై వేల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పి వి టి జి తెగకు చెందిన కోదు, గదభ, పోర్జ, కేంగు పోర్జ, దొందు పోర్జ ,డిడోయ్ పోర్జా, కొళాయి పోర్జా కులస్తులకు ఇల్లులు మంజూరు అయ్యాయని వారు అన్నారు. లబ్ధిదారులు వెనువెంటని గృహాలు నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడా విక్రమ్, నరియ శుక్ర, కిల్లో బిస్నాథ్, మఠం శుక్ర, పద్మనాభం, జమున, పూర్తిమ, కాసులమ్మ, సుశాంతి గ్రామస్తులు పాల్గొన్నారు.



## కేజీబీవీలో 28 నాన్ టీచింగ్ ఉద్యోగుల కొరకు భర్తీ

### మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరణ

పెదబయలు సెప్టెంబర్ 10మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం మండల విద్యాశాఖ అధికారిని పుష్ప జోసెఫ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షణ సొసైటీ పాఠశాల విద్యాశాఖ ద్వారా నిర్వహించబడుతున్న జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక లో ఖాళీగా ఉన్న 28 బోధ నేతరా నాన్ టీచింగ్ సిబ్బంది పొరుగు సేవలు కొరకు అవుట్సోర్సింగ్ ప్రతిపాదికన ఈనెల ఏడవ తేదీ నుండి ఈనెల 15వ తేదీ వరకు స్వీకరించబడునని ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులు మండల విద్యాశాఖ వారి కార్యాలయంలో ఆఫ్లైన్ ద్వారా అందజేయాలని కోరారు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టైప్ కేజీబీవీ లో 25 పోస్టులుగాను హెడ్ కుక్కు 7 అసిస్టెంట్ కుక్కు 9 డే నైట్ వాచ్మెన్ 3 స్వీపర్ ఐదు ఖాళీలు ఉన్నాయని తెలిపారు, విద్యార్హత హెడ్ కుక్ అసిస్టెంట్ కుక్ స్లీపర్ కు విద్యార్హతలు తప్పనిసరి కాదు, డే నైట్ వాచ్ మెన్ చకి ద ర్ కి 7తరగతి పాస్ అయి ఉండాలి, వయసు ఒకటి 1-7-2007నాటికి 42 సంవత్సరాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు

## నేటి మీకోసం రద్దు

### జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్

అల్లూరి జిల్లా అక్టోబర్ 10 మనం న్యూస్: ఈనెల 11వ తేదీ శుక్రవారం జరగనున్న మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం దుర్గాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సెలవు దినం అయినందున మీ కోసం కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు వివరించారు. ఫిర్యాదుదారులు గమనించి మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదులు అందజేయడానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.